




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 20 అక్టోబర్ 2025 - పేజీలు 8


## చీకటినీ పారద్రోలి..
# వెలుగులు నింపే దీపావళి

చీకటిని పారదోలి వెలుగును నింపే దివ్యమైన రోజు దీపావళి. ఆశ్వయుజ అమావాస్య రోజున జరుపుకొనే విశిష్టమైన పండుగ ఇది. అజ్ఞానం,దారిద్ర్యం, భయం, నిరాశ, కాంతిహీనతలు చీకటికి సంకేతం. భగవంతుడు పరంజ్యోతి స్వరూపుడు. చీకటిని పారదోలగల సమర్థుడు. దీపావళి రోజున వెలిగించే దీపాలు ఈ చెడునం తటినీ పోగొడతాయనే నమ్మకం. దీపం వల్లనే సమస్త కార్యాలు నెరవేరతాయి. మహాలక్ష్మి దీపకాంతులతో జ్యోతి తేజస్సుతో విరాజిల్లు తుంటుంది. అందుకే దీపావళి రోజున నువ్వుల నూనె, ఆవు నేతితో ప్రమిదలను నింపి దీపా లను వెలిగిస్తారు. వెలుగుతోనే జగతి అని చాటుతారు. మొత్తం మీద సామాజిక ప్రయోజనాల సమాహారం దీపావళి పర్వదినం...

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** దీపావళికి ముందురోజు చతుర్దశి. అదేరోజు నరకాసురుడు అనే రాక్షసుడిని సత్య భామ, శ్రీకృష్ణుడు భీకరయుద్ధంలో సంహరిస్తారు. ఆ దుర్మార్గుడు చెరబట్టిన 16 వేల మంది మహిళలను రక్షిస్తారు. ఆ సంతోషాన్ని అన్ని లోకాల ప్రజలు ఆ మరుసటిరోజైన అమావాస్య నాడు దీపాలు వెలిగించి పండగ రూపంలో పంచుకుంటారు. ఇంటింటా దీపాలు వెలిగించి అతడిలా ఎవరూ ఉండొద్దని హెచ్చరించటం అనేది దీపావళి చాటే సత్ప్రవర్తనగా చెప్పొచ్చు. తమ బిడ్డల వల్లసమాజానికి కీడు కలుగుతున్నపుడు దుష్టుడైనబిడ్డను శిక్షించటానికి తండ్రితోపాటు తల్లి కూడా పాల్గొనటం, వారి కర్తవ్యాన్ని చాటుతుంది. ఉత్తమగాథ ఇది. విష్ణుమూర్తి వరాహ అవతారం ఎత్తి, హిరణ్యాక్షుడు సముద్రంలో పడేసిన భూమిని పైకి తీసుకొచ్చేటపుడు భూదేవికి, విష్ణుమూర్తికి కలిగిన సంతానమే నరకాసురుడు. దేవతలకు జన్మించిన ప్పటికీ దుష్టపనులు చేయటంతో అసురుడ య్యాడు. కృష్ణావతారంలో ఉన్నపుడు నరకాసురుడు చేస్తున్న దుర్మార్గపు పనులన్నింటినీ ఇంద్రుడు వచ్చి ఏకరువు పెడతాడు. దుష్టశిక్షణ అనివార్యమని తేల్చుకున్న శ్రీకృష్ణుడు, గరుత్మంతుడిపై ఎక్కి యుద్ధానికి బయలుదేరతాడు. అప్పుడు సత్యభామ రూపంలో ఉన్న భూదేవి, తాను కూడావస్తానని పట్టుబడుతుంది. నరకాసుర


2 లో



వివరాలు 4లో...



## దశాబ్దాల కల..
# సాకారమైన వేళ..!

- "కన్నా" చొరవతో తాలూకా అభివృద్ధి
- రూ.70 లక్షలతో మారిన "తాలూకా సెంటర్" రూపురేఖలు.


దీపావళి శుభాకాంక్షలు
యడ్లపాడు మండల
ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు..
కామినేని సాయిబాబు,
యడ్లపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,
మాజీ జెడ్.పి.టి.సి. సభ్యులు, యడ్లపాడు.



దీపావళి శుభాకాంక్షలు
దీపావళి వెలుగులు మీ ఇంట ఆనందాల
కాంతులను వెదజల్లాలని కోరుకుంటూ..
నియోజకవర్గ ప్రజలకు, సూర్య పత్రిక
యాజమాన్యంకు, రిపోర్టర్‌లకు
దీపావళి శుభాకాంక్షలు.
ఇ.వి.క్రిష్ణా రెడ్డి
డివిజనల్ ఇంజనీర్,
రోడ్లు మరియు భవనాల శాఖ.
బెల్లం కొండ జగదీష్ చంద్ర,
ఏ.ఈ ముప్పాళ్ళ,
సత్తెనపల్లి.

# అందరి జీవితాలలో దీపావళి వెలుగులు విరబూయాలి
## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** దీపావళి పండుగ ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆకాక్షిం చారు. కాలుష్యం లేని దీపావళి ఆనందమైన దీపావళిని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా ప్రజలు హరిత టపాసులకు ప్రాధా న్యత ఇవ్వాలని కోరారు. ప్రమాదా లకు గురి కాకుండా దీపావళి జరుపుకోవాలని కోరారు. దీపావళి పండుగ ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు, ఆనందం తీసుకురా వాలని అన్నారు. ఆనందమయ దీపావళికి కొన్ని మార్గదర్శకాలను సూచిస్తూ ప్రజలకు పలు విజ్ఞప్తులు చేశారు. దీపావళి పండుగ సందర్భం గా విక్రయదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలె క్టర్ కోరారు.


మిగతా 2 లో..



దీపావళి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
లక్ష్మీ మెడికల్స్
ప్రొప్రయిటర్ : ఎ.ఆంజనేయులు, బోయపాలెం, యడ్లపాడు (మం)
మహా లక్ష్మీ మెడికల్స్
ప్రొప్రయిటర్ : జి.శ్రీను, బోయపాలెం, యడ్లపాడు (మం)
శ్రీ సాయి భాగ్యలక్ష్మి మెడికల్స్
ప్రొప్రయిటర్ : వి.బాబ్జి, బోయపాలెం, యడ్లపాడు (మం)



నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రభుత్వానికి,
ప్రజలకి వారధిలా సేవలందిస్తున్న
నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి,
గుంటూరు జర్నలిస్టు మిత్రులకు
దీపావళి పండుగ శుభాకాంక్షలు.
దీపావళి శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి
B.L..
గుంటూరు



మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
ప్రొ : దోరడ్ల మల్లిఖార్జునరావు
SANGAM MILK
FOR EVERY MOOD
సంగం
మా వద్ద పాలు, పెరుగు, మజ్జిగ,
నెయ్యి, బాదంపాలు, పాల పదార్థములు
లభించును. ఆర్డర్లపై సప్లయి చేయబడును
హోమ్ డెలివరీ,
నెలవారి బిల్లు
సౌకర్యంతో కలదు
లక్ష్మీ ప్రణతి మిల్క్ పార్లర్
SBI ATM సెంటర్, బోయపాలెం - 522 233.
సెల్ : 8309237441, 8179670764

# బార్ అండ్ రెస్టారెంట్లకు గండి కొడుతున్న వైన్స్ వ్యాపారులు



**వినుకొండ మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా వినుకొండ: వినుకొండలో ఎక్సైజ్ అధికారులు వైన్స్ వ్యాపారులతో కుమ్మక్కయ్యారా..? అక్రమంగా మద్యం వ్యాపారం జరుగుతుంటే ఎక్సైజ్ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తుండడంతో వైన్స్ వ్యాపారుల అక్రమార్జన మూడు పూవులు ఆరు కాయలుగా ఉంది! వైన్స్ షాపులకు ప్రభుత్వం పర్మిట్ రూములకు అనుమతి ఇచ్చింది. వైన్స్ షాపులో మద్యం తీసుకున్నవారు పర్మిట్ రూమ్ లో ఆ మద్యాన్ని సేవించవచ్చు. కానీ మద్యం వ్యాపారులు అధికారులను లోపర్చుకొని వైన్స్ షాపుల దగ్గరగా ఉన్న దాబాలను పర్మిట్ రూములుగా పెట్టుకుని మద్యం తో పాటు మాంసం, శీతల పానీయాలతోపాటు కావలసిన ఆహారం అందిస్తూ రోజుకు లక్షల రూపాయలు అక్రమార్జన పొందుతున్నారు. వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్డులో ఓ వైన్ షాపు యజమాని అక్రమ మద్యం వ్యాపారం ధాబాలో నిర్వహణ బహిరంగంగానే చేస్తున్నారు. అదే పద్ధతిలో నరసరావుపేట రోడ్ లోని విఠం రాజు పల్లి వద్ద, మార్కాపురం రోడ్డు, ఏనుగుపాలెం రోడ్డులో కూడా ఇదే తంతు జరుగుతుంది. ఈ అక్రమ బహిరంగ మద్యం వ్యాపారం, దాబాలను పర్మిట్ రూములుగా మార్చుకొని అక్రమ వ్యాపారం కొనసాగించేందుకు ఎక్సైజ్ అధికారులకు నెలవారి మామూలు వెళుతున్నాయని. లేకపోతే ఈ అక్రమ వ్యాపారంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని..? ప్రజల్లో ప్రశ్నార్ధకంగా మారింది.

## చీకటి పారద్రోలి.. వెలుగులు నింపే దీపావళి

మొదటి పేజీ తరువాయి

సైన్యంతో భీకరంగా యుద్ధం జరుగుతుంది. చివరకు నరకాసురుడు వచ్చేసరికి సత్యభామ ముందుకొస్తుంది. విల్లుఅందుకుని సంధించిన అస్త్రం గురి తప్పకుండా శత్రువును సంహరిస్తుంది.అబలగా భావించే స్త్రీ సమయం వచ్చినపుడు పురుషులను మించిన ప్రతిభను, శక్తిని చాటగలదని ఈ యుద్ధంతో చాటి నట్టయింది. నరకాసురునితో జరిగిన యుద్ధంలో సత్యభామ, శ్రీకృష్ణుడు ప్రదర్శించిన అస్త్రశస్త్రాల మెరుపులు, శబ్దాలు భారీగా ఉన్నాయి. నరకుడుపడిపోగానే దేవతలు, మునులు ఆకాశం నుంచి పూలజల్లు కురిపిస్తారు. మరుసటిరోజు అమావాస్య కావటం, ఆ చీకటిని పారదోలి వెలుగును నింపటానికి దీపాలను వెలిగించటం, అస్త్రశస్త్రాల మెరుపులు, ధ్వనులకు బాణసంచా కాల్చటాన్ని పండుగ కలిపింది. దేవతలు చల్లిన పూలు... తారాజువ్వలు, మతాబులు అన్నట్టుగా ఉంది. కాలానుగుణ మార్పులతో దీపావళి అంటే బాణసంచా కాల్చడమే అన్నట్లు తయారైంది. ఈ ఆచారం ద్వాపరయుగంలో లేదు..కలియుగంలోనే సుమా!

### అంతరార్థం ఉంది...

నిజానికి దీపావళి పితృదేవతలను ఆరాధించే పండుగ. లక్ష్మీదేవిని పూజించే పండుగ. దీపావళి నుంచి ఆరంభించి, తర్వాతి రోజు నుంచి వచ్చే కార్తికమాసంలో అన్నిరోజులూ ఇళ్లలో, ఆలయాల్లో దీపాలు వెలిగిస్తూ అగ్ని హోత్రుడిని ఆరాధించటం చూస్తుంటాం. దీపావళిలో నీతి బోధతోపాటు సామాజిక ప్రయోజనాలూ కనిపిస్తాయి. వర్షాలు కురిసి చేలల్లో, రహదారులపై నీరు నిలిచివుంటుంది. దోమలు, ఇతర క్రిమికీటకాల సంహారానికి బాణసంచా కాల్చటం పనికొస్తుందంటారు. జాగ్రత్తగా కాల్చటం నిప్పును ఎదుర్కోవటం, అగ్ని పట్ల జాగ్రత్తను అలవాటు చేయటంగాచెబుతారు. పెరిగే చలి, క్రిమికీటకాలబాధను దీపాలు పోగొడతాయి. సత్యభామ, శ్రీకృష్ణుడికి పూజలేమీ చేయకుండా దీపాలు వెలిగించటం,బాణసంచా కాల్చటం, లక్ష్మీపూజ చేయటం వంటి విశేషాల సమాహారం దీపావళి.

## ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ సంక్షేమానికి కృషి చేస్తాం

**తెనాలి, మేజర్ న్యూస్** : తెనాలిలో ది ఆంధ్రా ప్యారిస్ వీడియో అండ్ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెనాలి ప్రారంభోత్సవ సభ ఆదివారం ఘనంగా. ఇర్వహించారు. పట్టణంలోని జ్యోతి ఫర్నిచర్ బ్యాంక్వేట్ హాల్ సుల్తానాబాద్ లో నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా తెనాలి త్రీ టౌన్ సీఐ సాంబశివరావు, ప్రసాద్ ల్యాబ్ అధినేత ప్రసాద్ లు పాల్గొన్నారు. ఫోటోగ్రాఫర్స్ సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవం గురించి తమ సందేశం అందించారు. అసోసియేషన్ లోగోను సీఐ సాంబశివరావు ఆవిష్కరించగా, అసోసియేషన్ పోస్టర్‌ను ప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ సమాజానికి కళ్లులాంటివారని, వారి కృషితో ప్రతి ఆనంద క్షణం అసంపూర్ణం అవుతుందన్నారు. ఫోటో, వీడియో వృత్తి కూడా గౌరవప్రదమైన సేవ, దీనిని కాపాడటానికి అసోసియేషన్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కొత్త కార్యవర్గ ఎన్నిక జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షులుగా పిల్లి ఫ్రాంక్లిన్ బాబు, అధ్యక్షులుగా కాళిదాసు చైతన్య, సెక్రటరీ గా గ్లోరియస్ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ గా ఆనంద్ డిసౌజా, జాయింట్ సెక్రటరీగా షేక్ రఫీ, ట్రెజరర్ గా కొల్లి భరత్ కుమార్, పిఆర్ఓ గా నాగ గోవర్ధనరావు, గౌరవ సలహాదారులుగా ఎస్.కె. కాలేషా, గిరీష్, శ్రీనివాసరావు లు నియమితులయ్యారు. ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ సంక్షేమం కోసం అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. ప్రతి సభ్యునికి ఐడీ కార్డ్ తో పాటు రూ.10 లక్షల రెండు సంవత్సరాల ప్రమాద బీమా అందించడం, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఫోటో అండ్ వీడియో అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మరియు సోనీ, కానన్, నికాన్ వంటి కంపెనీలతో వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేయడం వంటి ఎన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలతో అసోసియేషన్ పనిచేస్తుందని అధ్యక్షులు చైతన్య తెలిపారు. కార్యక్రమానికి విజయ సారధి బాబు సభాధ్యక్షత వహించగా శేఖర్, రాజు, శ్రీకాంత్ ,శివ సాగర్, సూర్య, బాజీ తదితరులు పాల్గొన్నారు.






## అందరి జీవితాలలో దీపావళి వెలుగులు విరబూయాలి

మొదటి పేజీ తరువాయి

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి

1. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య శబ్దాలను వెదజల్లే బాణాసంచా పేల్చవద్దు.
2. బాణాసంచాను చేతిలో పట్టుకొని కాల్చవద్దు. వాటిని క్రింద పెట్టి, ఆపై వాటిని మండించి, దూరంగా నడవండి.
3. బాణసంచా కాల్చడానికి ఏదైనా కంటైనర్లో పెట్టవద్దు.
4. ఏదైనా పనిచేయని బాణాసంచాను విడిచిపెట్టవలెను.
5. బహిరంగ ప్రదేశంలోకి వెళ్ళే పథంలో అంతరాయం కలిగించే కట్టడముల ప్రవేశం, కిటికీలు దగ్గర ఎప్పుడూ ఏరియల్ (ఓవర్ హెడ్ అడ్డంకులు చెట్లు, ఆకులు, తీగ మొదలైనవి) బాణసంచా కాల్చవద్దు. భవనం/ఇండ్లు, కిటికీల వద్ద ఇతర బాణసంచా కాల్చకండి. ఓపెన్ గ్యారేజ్ డోర్/ విండో ఏరియల్ బాణసంచాను లోపలకు ఎగరడానికి అవకాశం ఇస్తుంది.
6. ఇంటి లోపల ఎప్పుడూ బాణసంచా ఉపయోగించవద్దు.
7. బహిరంగ మార్గంలో కాకుండా ఆరుబయట బాణాసంచా ఉపయోగించండి.
8. ఎప్పుడూ బాణసంచాతో ప్రయోగాలు చేయవద్దు లేదా స్వంతంగా బాణసంచా తయారు చేయవద్దు
9. వెలగని బాణసంచాని మళ్లీ వెలిగించవద్దు (15 నుండి 20 నిమిషాలు వేచి ఉండి), ఆపై దానిని ఒక బకెట్ నీటిలో నానబెట్టండి
10. నకిలీ బాణాసంచా ఉపయోగించవద్దు
11. పిల్లలను ఒంటరిగా బాణసంచా కాల్చడానికి అనుమతించవద్దు

ప్రజలు, విక్రయదారులు సురక్షిత చర్యలు తీసుకుని దీపావళిని ఆనందంతో, సంతోషంతో జరుపుకోవాలని కోరారు. ఎటువంటి ప్రమాద పరిస్థితులకు తావివ్వరాదని సూచించారు.




## త్రీ టౌన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**తెనాలి, మేజర్ న్యూస్** : త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సీఐ సాంబశివరావు రౌడీషీటర్లను స్టేషన్ కు పిలిపించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారి రికార్డులని పరిశీలించారు. సత్ప్రవర్తన కల్గి ఉండాలని ప్రతి ఒక్కరిపై నిఘా ఉంటుందని అన్నారు. హద్దు దాటితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్** : నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట శిబిరంపై పోలీసులు ఆదివారం మెరుపుదాడి చేశారు. పెదపలకలూరు గ్రామం సమీపంలోని రత్నగిరి కాలనీకి చెందిన పేకాట ఆడుతున్న వ్యక్తులను రహస్య సమాచారం ఆధారంగా సి ఐ వంశీధర్ నేతృత్వంలో దాడి చేసి, ఏడుగురు పేకాట రాయళ్లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ.28 వేలు నగదు,7 మొబైల్ ఫోన్లు, పేకాటకు ఉపయోగించిన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు సిఐ వంశీధర్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్:** పేద కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతున్నదని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 21 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 9.59 లక్షల చెక్కులను ఆయన అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

# తెనాలిలో కిడ్నాప్ కలకలం.. నలుగురు అరెస్ట్



**తెనాలి, మేజర్ న్యూస్:** కుమార్తెను తన నుండి దూరం చేశారన్న అక్కసుతో అల్లుడిని కిడ్నాప్ చేసిన అత్తతో పాటు మరో నలుగురిని తెనాలి త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం రాత్రి త్రీ టౌన్ పోలీస్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సాంబశివరావు నిందితుల వివరాలను వెల్లడించారు. తెనాలి చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన మణికంఠ నాలుగేళ్ల క్రితం వినుకొండకు చెందిన లిఖితను వివాహం చేసుకున్నారు. అత్త ప్రవర్తన సరిగా లేకపోవడంతో లిఖితను తన తల్లికి దూరంగా ఉంచుతున్నారు. లిఖిత తన తల్లి ప్రవర్తన సరిగాలేనందున భర్తతో ప్రేమగా ఉంటూ తల్లీ వద్దకు వెళ్లేది కాదు. విజయలక్ష్మి ఎన్ని విధాలుగా ప్రవర్తించినా తన కుమార్తె రావడం లేదన్న అక్కసుతో అల్లుడిని చంపి తీసుకువెళ్లాలని పథకం రూపొందించింది. ఈ మేరకు శనివారం రాత్రి వినుకొండ నుండి కారులో కొంత మందితో కలిసి తెనాలి చేరుకుంది. అల్లుడి ఇంటివద్దకు చేరుకుని మాట్లాడాలి అంటూ బయటకు పిలిచి బలవంతంగా కారులో ఎక్కించారు. ఊరి చివరకు తీసుకువెళ్లి అల్లుడిపై దాడి చేశారు. కుమార్తెను నాకు కాకుండా చేస్తావా అని నిన్ను చంపైనా నా కూతురిని తీసుకువెళతానని గాయపర్చారు. త్రీ టౌన్ పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ కరీముల్లా తన సిబ్బందితో కలిసి అత్త విజయలక్ష్మి తో పాటు వినుకొండకు చెందిన మల్లెల వేణుగోపాల్, గుంటూరుకు చెందిన నక్కా కిరణ్, తెనాలికి చెందిన బండారు యశ్వంత్ వర్ధన్, పిడుగురాళ్లకు చెందిన బత్తుల కోటేశ్వరరావులను అరెస్ట్ చేశారు. మణికంఠ పిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్యవైశ్యులు సామాజిక సేవకులు



**గుంటూరు మేజర్ న్యూస్:** ఆర్యవైశ్యులు సామాజిక సేవకులని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. సేవా రంగంలో సర్వులకూ ఆదర్శపాత్రులని తెలిపారు. ఆర్యవైశ్య మిత్రమండలి ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని ఒక హొటల్లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, "రాజకీయాల్లోకి వచ్చేనాటికి నా దగ్గర ధన బలం లేదు.. కుల బలం లేదు.. కనీసం రాజకీయ వారసత్వం కూడా లేదు.. అయినా అప్పిరెడ్డి మా వాడని గుండెలకు హత్తుకున్న గుంటూరు ప్రజల ప్రేమానురాగాలే ఊపిరిగా పెరిగాను! ఆర్యవైశ్యుల ఆదరాభిమానాలే ఆలంబనగా ఎదిగాను!! అందుకే నన్ను తమ సొంత కుటుంబ సభ్యుడిలా భావించిన ఆర్యవైశ్యులు ఎప్పుడో ఇచ్చిన అప్పిరెడ్డి గుప్తా అనే బిరుదును ఎప్పుడూ తానొక డాక్టరేట్‌లా భావిస్తాను" అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. ఆర్యవైశ్యులు తమ దైనందిన కార్యకలాపాలతో పాటు దాతృత్వ కార్యక్రమాలలో సైతం ఎప్పుడూ మిగిలిన వారి కంటే ఒకడుగు ముందే ఉంటారని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. ఓ పక్క వర్తక, వాణిజ్య రంగాలలో తలమునకలై ఉంటూనే మరో పక్క సొంత లాభం కొంత మానుకుని పొరుగువారి శ్రేయస్సు కోసం పాటుపడతారని కొనియాడారు. సమాజానికి అవసరమైన అన్ని సమయాలలో మేమున్నామని ముందుకొచ్చే ఆర్యవైశ్యుల పట్ల తనకు ప్రత్యేకమైన అభిమానమని ఆయన తెలిపారు. ఆర్యవైశ్యులతో ఉన్న అనుబంధం కారణంగానే తాను కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. వారు తన పట్ల చూపుతున్న ఎనలేని ఆదరాభిమానాలు మరువలేనివని స్పష్టం చేశారు. సేవ, సాయం అంటే ముందుగా గుర్తొచ్చే ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తన వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. ఆతుకూరి ఆంజనేయులు మాట్లాడుతూ, మొదటి నుంచి ఆర్యవైశ్యులకు అన్ని విధాలా అండగా నిలిచిన వ్యక్తిత్వం అప్పిరెడ్డి సొంతమని వ్యాఖ్యానించారు. వ్యాపార పరంగా ఎదురయ్యే సవాళ్ళను అధిగమించేందుకు సైతం ఆసరాగా నిలవాలని ఆయన కోరారు. దేవరశెట్టి చిన్ని మాట్లాడుతూ, వ్యాపార వర్గాల సమస్యల పరిష్కారంలో.. ఒడిదుడుకులను అధిగమించే విషయంలో ఎప్పుడూ తోడుగా నిలవడమే అప్పిరెడ్డి నైజమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మొగిలి సతీష్, రత్న ప్రసాద్, టీఎల్వీ వీరాంజనేయులు, కొత్త వెంకటేశ్వరరావు, అచ్యుత నాగేంద్రన్, ఆకుల వసుంధర, నూనె కిషోర్, మేడా సాంబశివరావు, బందా రవీంద్రనాథ్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), బత్తుల దేవానంద్, పానుగంటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్సై తిరుపతిరావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం పోలీస్ స్టేషన్ లో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని మాచవరం ఎస్సై తిరుపతిరావు ఆదివారం తెలిపారు. మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన సింగ డాల వెంకటరామయ్య దాచేపల్లి కి చెందిన కటికాల బాబురావులు ఆరు నెలల క్రితం ఈ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు వెంటనే మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి సిగ్నల్స్ ఆధారంగా సెల్ఫోన్లను రికవరీ చేశామని ఎస్సై తిరుపతిరావు తెలిపారు అలాగే బాధితులకు సెల్ఫోన్ అందించిన పై వారు స్థానిక పోలీసులకు అభినందనలు తెలియజేశారు అలాగే మీ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి ఆ ఫోన్ కు సంబంధించిన వివరాలను తమకు తెలియజేయాలని ఎస్సై తిరుపతి రావు సూచించారు.

## దీపావళి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** దీపావళి పండుగను పల్నాడు జిల్లా ప్రజలు ఆనందోత్సవాల మధ్య సంతోషాల నడుమ అంగ రంగ వైభవంగా జరుపుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పిలుపు నిచ్చారు బాణాసంచా కాల్చే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు చిన్న పిల్లల, పెద్దలకు బాణాసంచా కాల్చే విషయంలో, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు పర్యావరణ కాలుష్యము రహిత, ప్రజాహిత,ప్రజలకు ఇబ్బందులేని పండగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు ప్రజలందరికీ, ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు

## దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని డాక్టర్ కోడెల శివరామ్ రాష్ట్ర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు ఒక ప్రకటన ద్వారా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు అమావాస్యనాటి కారు చీకటిని తొలగించడానికి, దీపాలతో వెలుగును నింపడం ఈ పండుగ సంప్రదాయమని, మనలోని అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించాలన్నది దీనివెనుక ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరి జీవితాల్లో సుఖః సంతోషాలు వెల్లివిరియాలని, ఆ లక్ష్మీదేవి చల్లని చూపుతో అష్ట ఐశ్వర్యాలు సిద్ధించాలని కోరారు. దీపావళి అనేది చీకటి పై వెలుగు, అజ్ఞానం పై జ్ఞానం, చెడు పై మంచి విజయం సాధించిన పండుగ. ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలిపారు ప్రజలు దీపావళి పండుగను ఆనందంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## టైమ్ పాస్ కోసమే కోటి సంతకాలు




**గుంటూరు మేజర్ న్యూస్::** టైమ్ పాస్ కోసమే వైసీపీ కోటి సంతకాల సేకరణ చేపట్టింది,లిక్కర్ స్కామ్ బయటపడిందనే సాకుతో డైవర్షన్ రాజకీయాలు చేస్తోంది" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మైనింగ్ రంగంలో వడ్డెరలకు 15 శాతం రిజర్వేషన్ కల్పించడంపై ఆదివారం ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘ నాయకులు ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వడ్డెరల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ అన్ని రకాలుగా అండగా ఉందని, గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు తగ్గించిందని చెప్పారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 16,800 మంది బీసీలు రాజకీయ అవకాశాలు కోల్పోయారని పేర్కొన్నారు. దేశమంతా పీపీపీ విధానంతోనే అభివృద్ధి పథంలో పయనిస్తుంటే.. వైసీపీ మాత్రం అభివృద్ధికి విఘాతం కలిగిస్తోందని విమర్శించారు. మెడికల్ కాలేజీల నిర్మాణం ద్వారా పేదలకు సీట్లు లభిస్తాయని, దీనికి వైసీపీ ఓర్వుకోలేకపోతోందని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ లో జోగి రమేశ్ పాత్ర తేటతెల్లమైందని స్పష్టం చేశారు. ప్రజలకు తిరస్కరించినా వైసీపీకి బుద్ధి రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ఆర్థిక ప్రగతికి కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవల్ల వెంకట్, చల్లా ఆంజనేయ ప్రసాద్, నగాల సుజాత, పెనుగొండ భాస్కర్, తన్నీరు సాంబయ్య, చల్ల నాగరాజు, ప్రసాద్, బత్తుల శ్రీనివాసరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## గంజి వీరాస్వామి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** మానవ వనరులు దాతల సహకారంతో గంజి వీరాస్వామి చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని పట్టణ ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య పేర్కొన్నారు. పట్టణంలోని పణిదం సొసైటీ వద్ద దాతల సహకారంతోలి రూ.లి50,000 ల విలువైన నిత్యావసరాలు పేద వర్గాలకు గంజి వీరాస్వామి ఆధ్వర్యంలో అందించారు. గుండవరపు అనిల్ కుమార్ (ఎన్.ఆర్. ఐ) వీరి తండ్రీ కీర్తిశేషులు గుండవరపు వెంకట్రావు జ్ఞాపకార్థం 30 కుటుంబాలకు రూ. 500 ల నిత్యావసర సరుకులు,కూరగాయలు వీరి యొక్క ఆర్థిక సహాయంతో పంపిణీ చేయటం జరిగింది,ప్రతి నెల ఈ విధంగా జరుగుతుందని అన్నారు.అదేవిదంగా అనిల్ కుమార్ మిత్రులు కీర్తిశేషులు గోగినేని శివరామకృష్ణ పెద్దకర్మ నిన్న రాత్రి సందర్భంగా అనిల్ కుమార్ గారి ఆర్థిక సహాయంతో ఒకొక్కరికి రు. 5000 లు చొప్పున 5 గురికి 25,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అలాగే ఊటుకూరి ఉషారాణి జ్ఞాపకార్థం వీరి తమ్ముడు సతీష్ యొక్క ఆర్థిక సహాయంతో రూ 7,000 రూపాయల తో అందరికీ దాదాపు వందమందికి పలావు ప్యాకెట్లు , టమోటా రైస్ పంపిణీ చేశారు.అందరికీ స్వీట్ మరియు హాట్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచర్ల చిన నాగేశ్వరరావు, గంగూరి కళ్యాణ్, గంగూరి సోమనాథ్, గద్దె చలమయ్య, ఆర్.ఎం.పి డాక్టర్ బిట్రా నాగరాజు ,దివ్వెల శ్రీనివాసరావు,గంజి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. దుర్గారావు సభా అధ్యక్షులు గా వ్యవహరించారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని కే రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మెగా డీఎస్సీలో ఎంపికైన నూతన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై, ప్రతిభావంతులైన నూతన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నేతలు కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతినిధులు పాల్గొన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ కార్యక్రమం యువతకు అపార ఉపాధి అవకాశాలను కల్పించిందని కొనియాడారు. "మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పదవులు భర్తీ చేయడం జరిగింది. ఇది రాష్ట్ర విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న చర్యలకు నిదర్శనం" అని ఆయన వివరించారు. ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ మరియు సృజనాత్మకతను పెంపొందించాలి. మీరు ఈ బాధ్యతను అత్యంత నిష్ఠతో నిర్వహించి, రాష్ట్ర భవిష్యత్తును రూపొందించే కీలక పాత్ర పోషించాలి" అని నూతన ఉపాధ్యాయులను ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాతోని వెంకటేశ్వర్లు, కొల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వెరికోస్ వీన్స్ వైద్య శిబిరం



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠ పురం, ఏషియన్ వాస్కులర్ హాస్పటల్ వారి సౌజన్యంతో బీసీ కాలనీలోని పట్టణ రంగ స్థలం కళాకారుల భవనంలో ఉచిత వెరికోస్ వీన్స్ వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, సినీ రచయిత మాటల మాంత్రికుడు బుర్ర సాయి మాధవ్, రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు బుర్ర జయలక్ష్మి, కార్యనిర్వాహక అధ్యక్షులు గరికిపాటి సుబ్బారావు, దేవరపల్లి భవాని, ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ డాక్టర్ దీపక్, మధు పాల్గొని వైద్య సేవలు అందించారు. క్లబ్ సభ్యులు రాజేంద్రప్రసాద్, అర్జున్, రఫీ పావులూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. రంగస్థలం కళాకారులు, పరిసర ప్రాంత ప్రజలు వైద్యసేవలు అందుకున్నారు.

### మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం

**నకరికల్లు మేజర్ న్యూస్:** నకరికల్లు మండలం నర్సింగపాడు లో మాస శివరాత్రి సందర్భముగా శ్రీ అయ్యప్ప సహిత గంగా అన్నపూర్ణా సమేత మరకత లింగ చంద్రమౌళీశ్వరస్వామి వారి దేవాలయం నందు స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అలంకరణ. కార్యక్రమం నిర్వహించారు.



## పురమిత్ర యాప్‌ని సద్వినియోగం చేసుకోండి: కమిషనర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా నగర ప్రజలకు పురపాలక సేవలను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫోటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీది దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు.


# దశాబ్దాల కల.. సాకారమైన వేళ..!

"కన్నా" చొరవతో తాలూకా అభివృద్ధి

రూ.70 లక్షలతో మారిన "తాలూకా సెంటర్" రూపురేఖలు.

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు ,పాలకులు ఎంతమంది మారిన తాలూకా సెంటర్లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయలేకపోయారు. పట్టణానికి గుండెకాయ లాంటి ఈ ప్రాంత అభివృద్ధిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోయారు. కూటమి ప్రభుత్వంలో శాసనసభ్యులుగా ఎన్నికైన కన్నా లక్ష్మీనారాయణ తన అనుభవాన్ని రంగరించి , అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారు. మున్సిపాలిటీ పై భారం పడకుండా బస్టాండ్ షెల్టర్ ఏర్పాటు చేయించారు. కొద్దిపాటి వర్షానికె తటాకంలా మారే లోతట్టు ప్రాంతాన్ని మొత్తం సిసి రోడ్డు మయం చేశారు. ఇలా దీర్ఘ కాలికంగా ఉన్న సమస్యలను ఇట్టే పరిష్కరించారు. కన్నా తాలూకు అభివృద్ధిగా చిరస్థాయిలో.. జన హృదయాల్లో నిలిచిపోయేల పనులు చేస్తున్నారు. మున్సిపాలిటీ పై భారం లేకుండా.. పిడుగురాళ్ల నుండి గుంటూరు వైపు వెళ్లే బస్సులను ఎక్కువసేపు తాలూకా సెంటర్లోనే నిలిచి ప్రయాణికులను చేరవేస్తూ ఉంటాయి. ఈ ప్రాంతంలో స్వల్ప వర్షానికే మురుగు కాలవలు పారక వరద నీరంతా రోడ్లు పైకి చేరి తటాకం లా కనిపించేది. ప్రయాణికులు వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ, వసతి లేక దీర్ఘకాలికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం మున్సిపాలిటీ పై భారం పడకుండా తాలూకా సెంటర్లో ప్రయాణికుల శాశ్వత వసతి(బస్ షెల్టర్) ని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాటు చేయించారు .హైదరాబాద్ కు చెందిన రైన్బో అడ్వర్టైజింగ్ అవుట్డోర్ మీడియానే సంస్థకు దీని అప్పగించారు. 70 మంది ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేయించారు. 12 ఏళ్లపాటు నిర్వాహణ కూడా ఈ సంస్థ బాధ్యత తీసుకుంటుంది. అందుకుగాను బస్సు షెల్టర్ పైన ప్రకటన ద్వారా వచ్చే ఆదాయాన్ని సంస్థ వనరుగా సేకరించరుంది. ప్రయాణికుల ఎన్నో ఏళ్ళు కలగా ఉన్న బస్ షెల్టర్ ను సహకారం చేశారు. రూ . 70 లక్షలతో తళుకులీనుతున్న తాలూకా సెంటర్ పట్టణానికి గుండెకాయ లాంటి తాలూకా సెంటర్లో చిరస్థాయిలో అభివృద్ధి చేశారు కన్నా. వెల్కమ్ సత్తెనపల్లి లైటింగ్ బోర్డు ను రూ.4.50 లక్ష్యలతో అద్భుతంగా ఏర్పాటు చేయించారు. మరో రూ.11.50 లక్షలతో ఈ ప్రాంతంలోని విగ్రహాల వద్ద గ్రీనరీ, వెనకవైపు ప్రహరీ గోడ, గ్రిల్స్ ఇతర వనరులు కల్పించారు. లోతట్టు ప్రాంతాన్ని రూ .20 లక్షలతో సిసి రోడ్డు వేయించారు. మరో 10 లక్షలతో ఆధునికరించారు. ప్రధాన రహదారిపై ఉన్న డివైడర్ కు. రు.10 లక్షలతో పెయింట్లు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. రూ. 50వేలతో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా భారీ విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేశారు. అన్న క్యాంటీన్ కు ఆధునికరణ పనులు , మాజీ సభాపతి స్వర్గీయ కోడెల శివప్రసాదరావు విగ్రహం ఏర్పాటు చేశారు. మున్సిపల్ శాఖ మంత్రి ఆవిష్కరించేందుకు రూ. 7 లక్షలతో పైలాన్ ఏర్పాటు చేస్తున్నామని ,పనులు పూర్తి కావలసిందని మున్సిపల్ డి ఈ మధుసూదన్ రావు తెలిపారు.





## పెదకాకానిలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసి, ప్రజలకు ఉచిత వైద్యం అందకుండా చేయాలనే కుట్రతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగిస్తోందని, దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మెడికల్ కళాశాల లను ప్రైవేటుకు అప్పగించటాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా ఆదివారం సంతకాలు సేకరించారు. పెదకాకాని ప్రజలకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై అవగాహన కల్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఈనెల 22 నుండి కార్తీక మాస మహోత్సవం వేడుకలు ప్రారంభం

**మాచవరం , మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీ నుండి కార్తీక మాస మహోత్సవ వేడుకలు భ్రమరాంబ సమేత చర్ల మల్లేశ్వర స్వామి దేవాలయంలోప్రారంభమవుతాయని ఆలయ పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ తెలిపారు. ఈ కార్తీకమాసంలో ప్రతిరోజు దేవాలయంలో స్వామివారికి వివిధ రకాల పంచామృతాలతో అభిషేకాలు నిర్వహిస్తామన్నారు అలాగే అమ్మవారికి వివిధ రకాల అలంకరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు ఆలయ ధర్మకర్త వంకాయల బుగ్గయ్య దత్తు కుమారుడు వంకాయల కాశీ విశ్వనాథం వంకాయల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్తీక మహోత్సవ వేడుకలు నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు ఏకాదశ రుద్ర వారాభిషేకం నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనవచ్చునని తమ తమ గోత్రాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిసా_మన్నారు 1950 సంవత్సరంలో ఈ దేవస్థానాన్ని గ్రామక్షేమం కోసం ఆనాటివంకాల బుగ్గయ్యనిర్మాణం చేపట్టారని పూజారి అన్నారు ఈ కార్తీక మాసంలో స్వామివారికి అభిషేకాలతో పాటు ప్రతిరోజు కార్తీక దీపాలు వెలిగించి తమ జీవితాలు ధన్యం చేసుకోవాలని అలాగే ఆ శివ అనుగ్రహం పొందాలని పూజారి కోరారు అలాగే దేవాలయంలో ప్రతిరోజు అమ్మవారికి స్వామివారికి వివిధ రకాల పూల అలంకరణలు దాతల సహాయంతో ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.





# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలి





**వినుకొండ మేజర్ న్యూస్:** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి మంచి ఆదర్శ భావాలతో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాల్సిన బాధ్యత గురువులపై ఉందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా నియమితులైన వినుకొండ నియోజకవర్గంలోని నూతన టీచర్స్‌ను ఆదివారం చీఫ్ విప్ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు హాజరై నూతన ఉపాధ్యాయులను అభినందించి మాట్లాడారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, బిఆర్ అంబేద్కర్ లాంటి ఎంతోమంది గొప్ప వ్యక్తులను తీర్చిదిద్ది సమాజానికి అందించింది గురువులేనని గుర్తు చేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలతో పాటు వ్యక్తిత్వాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సమాజ సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానని, పేద ప్రజలకు అండగా నిలుస్తూ, పేదరిక నిర్మూలనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదర్శంగా %ూ%4 ద్వారా తాము 100 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు.

***10వ తరగతిలో వినుకొండ ఫస్ట్ వస్తే 5 లక్షల రివార్డ్***

2025-26 విద్యా సంవత్సరం పదో తరగతి నందు వినుకొండ నియోజకవర్గం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)నుండి విద్యార్థి పల్నాడు జిల్లా ఫస్ట్ సాధిస్తే ఆ విద్యార్థికి శివశక్తి ఫౌండేషన్ ద్వారా 5 లక్షల క్యాష్ రివార్డ్ అందించడం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రకటించారు. అలాగే పల్నాడు జిల్లాలో ఏ ప్రభుత్వ హై స్కూల్ నుండి పదో తరగతిలో జిల్లా ఫస్ట్ విజయం సాధించిన విద్యార్థికి 2 లక్షలు క్యాష్ రివార్డ్ అందించడం జరుగుతుందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల వారిగా విద్యార్థులు అధిక శాతం ప్రతిభను ఘనపరిస్తే ఆ సబ్జెక్టు టీచర్ను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి లక్ష రూపాయలు క్యాష్ రివార్డు ఇవ్వడం జరుగుతుందని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రకటించారు. వినుకొండ నియోజకవర్గం విద్యలో రాష్ట్రస్థాయినందు ప్రథమ స్థానంలో నిలవాలని, విద్యార్థులను మంచి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు,జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, ని శంకర్రావు శ్రీనివాసులు, వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి, డిప్యూటీ డిఇఓ.,... వినుకొండ ఎంఈఓ జఫ్రుల్లా ఖాన్, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, నియోజకవర్గంలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దివ్య జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** దివ్య జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వి. లక్ష్మయ్య, కొర్నెపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అవసరమైన స్పీచ్ థెరపీ ,ఆర్టిజన్ థెరపీ, ఫిజియోథెరపీ తదితర సేవలను విస్తృతంగా అందిస్తున్న అంశాలలో ఆదివారం నవభారత్ నగర్ లోని స్పోర్ట్స్ బాక్స్ వేదిక మీద బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్యాట్మెంటన్ ప్రపంచ క్రీడాకారుడు పద్మశ్రీ కిదాంబి శ్రీకాంత్ హాజరై బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లక్ష్మయ్య మీడియాతో మాట్లాడుతూ 2015 నుంచి దివ్య జ్యోతి చారిటబుల్ ట్రస్టు రన్ చేస్తున్నామని ముఖ్యంగా పూర్ పీపుల్స్ కు స్పీచ్ తెరపి ఆర్టిజన్ తెరపి ఫిజియోథెరపీ లాంటి సేవలను మరింత దగ్గర చేయడానికి దివ్య జ్యోతి చైల్డ్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ తో ముందుకు వచ్చామన్నారు. డిసెంబర్ మూడో తేదీన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉన్న చెవిటి మూగ విద్యార్థులకు బ్యాట్మెంట్ పోటీలను తొలిసారిగా నిర్వహించాలని ఆలోచన చేస్తున్నట్లు లక్ష్మయ్య తెలిపారు. ఇలాంటి పోటీల వలన ఆయా విద్యార్థులలో అంతర్లీలంగా దాగివున్న పోటీ తత్వాన్ని బయటకు తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. దీని ద్వారా ఆయా విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని అందించినట్లు కూడా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆహ్వానితులు హాజరయ్యారు.

# లక్ష్యం స్పష్టంగా ఉంటే విజయం ఖాయం



**గుంటూరు, మేజర్ న్యూస్:** చిన్న వయసులోనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశలో క్రమశిక్షణతో కృషి చేస్తే సామాన్యులకు కూడా విజయం తథ్యమని మల్లవరపు సూర్య తేజ ఐఏఎస్ తెలియజేశారు. గుంటూరులో జెకెసి కళాశాల ఆడిటోరియం నందు ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుంటూరు ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎంఎంఎస్ ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 600 మంది విద్యార్థులతో ఆయన ఉత్తేజపూరితమైన ప్రసంగం చేశారు. మానవత సెక్రెటరీ కే సతీష్ ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా వ్యవహరించారు. సూర్యతేజ మాట్లాడుతూ మంచి పరిస్థితులు, వనరులు, వ్యూహం ఉంటే సామాన్యులు కూడా విజేతగా మారవచ్చు అని ఉద్బోధించారు. పోటీ పరీక్షలలో ఎన్ని పుస్తకాలు చదివాము అన్నది ముఖ్యం కాదు అని తెలిపారు. చదివిన ఒక్క పుస్తకాన్ని విపులంగా, క్షుణ్ణంగా అవగాహన చేసుకొని సొంతంగా నోట్స్ తయారు చేసుకోవడం కాంపిటీటివ్ పరీక్షల విజయ రహస్యమని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పి ఫోర్ ద్వారా ప్రతిభగల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తోంది, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని సూచన చేశారు. పంచుమర్తి నాగ సుశీల ఆంగ్ల విభాగ అధిపతి, జెకేసి కళాశాల మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. మానవత చైర్మన్ పావులూరు రమేష్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పట్టుదలతో క్రమశిక్షణతో చదివి 2020లో ఆలిండియా 72 సాధించి ఆంధ్రప్రదేశ్ కేడర్కు ఎన్నికైన సూర్య తేజను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ కోట శ్రీనివాస్, డైరెక్టర్స్ సూర్యదేవర కృష్ణ ప్రసాద్ , చావా లక్ష్మీ సామ్రాజ్యం, చావా శివాజీ, జాయింట్ సెక్రెటరీ ఆనంద్, పావని , రిసోర్స్ పర్సన్స్ గేరా ప్రకాష్, బేతపూడి మంగారావు, ఆదినారాయణ, షేక్ రెహ్మాన్, జగదీష్, అరుణాచలం ,రాధాకృష్ణ తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ముస్తాబవుతున్న బ్రాడీపేట రహదారి

**గుంటూరు మేజర్ న్యూస్:** హార్ట్ ఆఫ్ ది సిటీగా గుంటూరు నగరంలో ప్రఖ్యాతిగాంచిన బ్రాడీపేట 4వ లైనుకి పట్టిన రాజకీయ గ్రహణం ఎట్టకేలకు వీడింది. స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) చొరవతో మిగిలిపోయిన బీటీ రోడ్డు పనులు తిరిగి ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. నిజానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో బ్రాడీపేట నాలుగవ లైన్ విస్తరణ పనులు మొదలయ్యాయి. అప్పట్లో పనులు 14వ అడ్డరోడ్డు వరకు వచ్చిన తర్వాత రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇక నాటి నుంచి బ్రాడీపేట మెయిన్ రోడ్డుకు మోక్షం కలగలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. ఫలితంగా స్థానికులే కాక నిత్యం పలు పనుల నిమిత్తం బ్రాడీపేటకు వచ్చిపోయే ప్రజలు సైతం తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.దీనిపై స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) చొరవ చూపి, సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి, చిట్ట చివరికి బ్రాడీపేట రోడ్డును పరిష్కార బాట పట్టించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మొదలైన పనులను ఆచారి పర్యవేక్షించారు. కాంట్రాక్టర్ కిరణ్ కుమార్‌కు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఆయన వెంట పండ్ల నారాయణ, కరుణశ్రీ తదితరులు ఉన్నారు.

# నేడు పి.జి.ఆర్.ఎస్ రద్దు




**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం సోమవారం నిర్వహించడం లేదని జిల్లా ఎస్పీ జిల్లా వ కుల్ జిందాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా సెలవు దినం కావడంతో పి.జి.ఆర్.ఎస్ జరగదని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఎస్పీ కోరారు.

# డీఎస్సీ ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలి

తెనాలి, మేజర్ న్యూస్: డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్సీ, తెనాలి టిడిపి ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం తెనాలి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కోగంటి రోహిత్ ఆధ్వర్యంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి తెనాలిలో ఘనంగా ఆత్మీయ సత్కార సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహించి తీరుతామని భరోసా ఇచ్చి నెరవేర్చామన్నారు. కోగంటి రోహిత్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో సమాజంలో తల్లిదండ్రుల పట్ల, పెద్దల పట్ల గౌరవ భావంతో నడుచుకోవాలంటే ఉపాధ్యాయుల వల్లే అవుతుందని అన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, నేతలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెనాలి పట్టణ, మండల, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్, చిన్న కోటిరెడ్డి, నల్లిబోయిన నాగేశ్వరరావు, కేసన కోటేశ్వరరావు, కోగంటి రోహిత్, శాఖమూరి సురేంద్ర, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, ఫణిదపు దుర్గ, వెంకటేశ్వరరావు, వసంతం అశోక వర్ధన, మొవ్వ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చర్యలు



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా టపాసులు విక్రయిస్తే వారిపై శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వెస్ట్ డి.ఎస్.పి కె అరవింద్ స్పష్టం చేశారు. బాణసంచా విక్రయదారులు చట్టం ప్రకారం నిర్దేశించిన నిబంధనలు, భద్రతా జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలి. పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా తల్లిదండ్రులు పర్యవేక్షణలో ఉండాలి. అరండల్ పేట, నగరంపాలెం మరియు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ల ఏరియాలలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు నిర్వహించే వారు లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వం సూచించిన నియమ, నిబంధనలకు కట్టుబడి ఉండాలన్నారు. బాణసంచాలు లేదా పేలుడు పదార్థాలను ఇళ్లలో నిల్వ ఉంచరాదని, శాశ్వత లేదా తాత్కాలిక లైసెన్సు పొందిన దుకాణాల్లో మాత్రమే విక్రయాలు జరగాలని డి. యస్. పి. తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకుని మాత్రమే విక్రయాలు నిర్వహించాలన్నారు. షాపుల వద్ద మండే స్వభావం ఉన్న వస్తువులు ఉంచరాదని, డ్రమ్ములలో నీరు, ఇసుక మరియు ఇతర అగ్నిమాపక సామాగ్రి తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే, షాపు పరిసరాల్లో చేయవలసినవి, చేయకూడనివి గురించి స్పష్టమైన సూచనలు ఉన్న బోర్డులు ప్రదర్శించాలన్నారు. చిన్న పిల్లలను బాణసంచా దుకాణాల్లో విక్రయాల కోసం ఉంచరాదని, లైసెన్సు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు నిర్వహించాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ షాట్ సర్క్యూట్ కు తావులేకుండా తగుజాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. టపాసుల స్టాల్స్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, నిరంతర తనిఖీలు నిర్వహించి మతాబుల దుకాణాల వద్ద భద్రతా చర్యలను పర్యవేక్షణ చేస్తామని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రమాదాలను నివారించగలమని పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమంగా బాణసంచా నిల్వలు లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు. సాధ్యమైనంత వరకు కాలుష్యరహిత టపాసులను మాత్రమే ఉపయోగించాలని, టపాసులు కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి, సిల్క్ లేదా సింథటిక్ వస్త్రాలు ధరించరాదని తెలిపారు. టపాసులు కాల్చే సమయంలో ప్రజలకు లేదా రహదారులపై వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. దీపావళి సందర్భంగా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే ఫైర్‌స్టేషన్ నంబర్ 101కి, పోలీస్ డయల్ 100/112లకు లేదా స్థానిక పోలీసులకు, అరండల్ పేట పోలీస్ స్టేషన్ 0863-2231955బీ నగరంపాలెం పోలీస్ స్టేషన్ 0863-2234047బీ పట్టాభిపురం పోలీస్ స్టేషన్ 0863-2231866 సమాచారం అందించాలని సూచించారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లేదు



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం సోమవారం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండుగ సందర్భంగా సెలవు దినం కావడంతో పి.జి.ఆర్.ఎస్ జరగద ని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలకు ఓర్చి గుంటూరు కలెక్టర్రాగుంటూరు కలెక్టర్ కార్యాలయానికి రావద్దని సూచించారు.మళ్ళీ 27-10-25 నుండి జిల్లా కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక యధావిధిగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు.

# దీపావళి శుభాకాంక్షలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలందరికీ శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మనిషి తనలోని అజ్ఞానాంధకారాన్ని జ్ఞాన దీపాలతో తొలగించుకోవాలనే గొప్ప సందేశం ఇచ్చే పండుగ దీపావళి అని ఆయన తెలిపారు. చీకటి వెలుగుల సమాహారమైన సమాజంలో ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని.. వెలుగుల పండుగ తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# కల్చర్ తయారీపై అవగాహన కార్యక్రమం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండలం జొన్నలగడ్డ గ్రామంలో పశువుల ఎరువుతో ట్రైకోడెర్మ విరిడి కలిపి కల్చర్ తయారీ పై రైతు అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఏరువాక కేంద్రం, గుంటూరు ఆధ్వర్యంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థులు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించినారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ కళాశాల, బాపట్ల రావెప్ విద్యార్థులు పశువుల ఎరువుతో ట్రైకోడెర్మ విరిడి కలిపి కల్చర్ తయారీ చేయు విధానంను రైతులకు చూపిస్తూ కల్చర్ తయారు చేసుకుని పొలంలో చల్లటంవలన పంటలలో వచ్చే అనేక తెగుళ్ళను నివారించవచ్చు అని తెలిపినారు.. రైతులు కేవలం రసాయన ఎరువుల మీద మాత్రమే ఆధారపడటం వలన భూసారం తగ్గటమే కాకుండా భూమి లో ఉన్న అనేక లాభాదాయకమైన సూక్ష్మ జీవులు నశిస్తున్నాయి. ఈ పశువుల ఎరువుల కల్చర్ వినియోగించటం వలన భూసారం పెరుగుదలతో పాటు సూక్ష్మ జీవులు భాగ అభివృద్ధి చెందుతాయి తద్వారా పంట ఆరోగ్యంగా ఉంటాయి అని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో వంగా నవీన్ రెడ్డి, అభ్యుదయ రైతులు, ఆచార్య యన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ కళాశాల, బాపట్ల రావెప్ విద్యార్థులు మరియు రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బోధన దృష్ట్యా యాప్ లు తగ్గాయి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల విలువైన బోధన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్వం అమల్లో వున్న యాప్ లను తగ్గించి కనిష్ఠ సంఖ్యకు తీసుకు రావడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక తెలిపారు. శనివారం ఒక దిన పత్రికలో **"యాప్ లతో యాతన"** శీర్షికన ప్రచురితమైన వార్తా కథనానికి ఆమె స్పందిస్తూ హాజరు ఉదయం, సాయంత్రం మాత్రమే వేయవలసి ఉందన్నారు. అసెస్మెంట్ పుస్తకాల విషయంలో ఉపాధ్యాయుల అభ్యంతరాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, పిల్లలకు మధ్యాహ్న భోజన పథక వివరాలు అందించుట ప్రధానోపాధ్యాయుల విధులలో భాగమని చెప్పారు. ప్రతి నెలలో జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశం రోజున హాజరు సంబంధిత నిర్దేశాలకు అనుసరించి నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు వారికి నిర్దేశించబడిన పనులు చేయుట వారి విధులలో భాగంగా భావించాలని, దానిని భారంగా భావించకూడదని సూచించారు. ఉపాధ్యాయులు సాధ్యమైనంతమేర బోధనకే పరిమితమగుటకు అన్ని విషయాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ప్రభుత్వ నిర్దేశముల మేరకు అవసరమైన చర్యలు చేపటుట జరుగుతుందని వివరణ ఇచ్చారు.

# వైభవపేతంగా పాటల పోటీలు



**వినుకొండ మేజన్ న్యూస్ :** కళాసాగరి , రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సంయుక్తంగా ఆదివారం నిర్వహిస్తున్న ఎస్పీ బాలు స్మారక రాష్ట్రస్థాయి పాటల పోటీలు ఉదయం 10 గంటలనుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. వినుకొండ పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ దస్తగిరి సతీమణి కౌన్సిలర్ షకీలా దస్తగిరి చేతుల మీదుగా మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు ముఖ్యఅతిథిగా వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి కృష్ణ యాదవ్, విశిష్ట అతిథిగా విద్యావంతుల వేదిక బాధ్యులు సీనియర్ న్యాయవాది పీజే లూకా లు పాల్గొనగా ,కళాసాగరి అధ్యక్షులు ఆలా శ్రీనివాసరావు రోటరీ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు న్యాయవాది విజయ్ నరసింహారావు తదితరులు పోటీలలో పాల్గొన్నారు దాదాపు 70 మంది గాత్ర కళాకారులు పోటీలలో పాల్గొన్నారు రోటరీ అధ్యక్ష కార్యదర్శులు వై వెంకటనారాయణ బాజీ కళాసాగరి కార్యదర్శి గుత్తా గురునాథం తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

# "లక్ష్యం స్పష్టం అయితే విజయం ఖాయం"




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** చిన్న వయసులోనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశలో క్రమశిక్షణతో కృషి చేస్తే సామాన్యులకు కూడా విజయం తథ్యమని మల్లవరపు సూర్య తేజ తెలియజేశారు. గుంటూరులో జెకెసి కళాశాల ఆడిటోరియం నందు అక్టోబర్ 19న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, గుంటూరు ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎంఎంఎస్ ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 600 మంది విద్యార్థులతో ఆయన ఉత్తేజపూరితమైన ప్రసంగం చేశారు. మానవత సెక్రెటరీ కే సతీష్ ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా వ్యవహరించారు. సూర్యతేజ మాట్లాడుతూ మంచి పరిస్థితులు, వనరులు, వ్యూహం ఉంటే సామాన్యులు కూడా విజేతగా మారవచ్చు అని ఉద్బోధించారు. పోటీ పరీక్షలలో ఎన్ని పుస్తకాలు చదివాము అన్నది ముఖ్యం కాదు అని తెలిపారు. చదివిన ఒక్క పుస్తకాన్ని విపులంగా అవగాహన చేసుకొని సొంతంగా నోట్స్ తయారు చేసుకోవడం కాంపిటీటివ్ పరీక్షల విజయ రహస్యమని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పి ఫోర్ ద్వారా ప్రతిభగల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తోంది, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని సూచన చేశారు. పంచుమర్తి నాగ సుశీల ఆంగ్ల విభాగ అధిపతి, జెకెసి కళాశాల మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. మానవత చైర్మన్ పావులూరు రమేష్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పట్టుదలతో క్రమశిక్షణతో చదివి 2020లో ఆలిండియా 72 సాధించి ఆంధ్రప్రదేశ్ కేడర్కు ఎన్నికైన సూర్య తేజను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ కోట శ్రీనివాస్, డైరెక్టర్స్ సూర్యదేవర కృష్ణ ప్రసాద్, చావా లక్ష్మీ సామ్రాజ్యం, చావా శివాజీ, జాయింట్ సెక్రెటరీ ఆనంద్, పావని, రిసోర్స్ పర్సన్స్ గేరా ప్రకాష్, బేతపూడి మంగారావు, ఆదినారాయణ, షేక్ రెహ్మాన్, జగదీష్, అరుణాచలం, రాధాకృష్ణ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బృందావన్ గార్డెన్స్ లో కారుపై కూలిన చెట్టుని తొలగించిన మున్సిపల్ సిబ్బంది




**గుంటూరు మేజర్ న్యూస్ :** బృందావన్ గార్డెన్స్ లో కారుపై కూలిన చెట్టుని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన తొలగించిన నగరపాలక సంస్థ పార్క్ సిబ్బంది చర్ల చేపట్టారు. రోడ్ విస్తరణలో భాగంగా చేపట్టిన పనుల్లో డ్రైన్ వెంబడి ఉన్న పురాతన చెట్టు కూలి పక్కనే ఉన్న కార్ మీద పడిందని తెలియగానే నగరపాలక సంస్థ ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులను ట్రాఫిక్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకొని తొలగించాలని కమిషనర్ ఆదేశాలతో నగరపాలక సంస్థ అధికారులు జేసిబి ద్వారా చెట్టు తొలగించి, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో చీకట్లను చెరిపేసి సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కాలని, సాంస్కృతిక, కళా వైభవం విలసిల్లాలని, ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని భగవంతుని ప్రార్థించారు. పర్యావరణహితంగా దీపావళిని ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. జారీ చేసిన వారు: పిఆర్ఓ, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు.

# అక్టోబర్ నెల పక్షవాత మాసం




**గుంటూరు మేజర్ న్యూస్:** అక్టోబర్ నెలను పక్షవాత అవగాహనా మాసంగా జరుపుకుంటామని ప్రముఖ న్యూరోలాజిస్ట్, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షులు డా. పి. విజయ తెలిపారు. పక్షవాత అవగాహనా మాసం సందర్భంగా అక్టోబర్ 19 నుండి 29 వరకు "ట్రెయిస్ క్యాంపు ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షులు డా. విజయ , లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మెన్ డాక్టర్ రాఘవశర్మ , లలితా హాస్పిటల్ డీన్ డాక్టర్ ఎన్ .శ్రీనివాసరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ పి.ఆర్. రాజు గారు తో కలిసి అంబులెన్స్కు జెండా ఊపి ప్రారంభించారు. డా. విజయగారు మాట్లాడుతూ,పక్షవాతం అంటే బ్రెయిన్ స్ట్రోక్. ఇది ఎవరికైనా, ఏ వయసు వారికైనా సంభవించవచ్చు. ప్రతి నలుగురిలో ఒకరికి పక్షవాతం వస్తుంది. అందులోనూ 25 శాతం మంది 50 సంవత్సరాల లోపువాళ్లే కాబట్టి 30 సంవత్సరాలు దాటినవారు అందరూ వారి వారి రిస్కు తెలుసుకుంని జాగ్రతలు తీసుకుంటే 80 శాతం పక్షవాతాలు నివారించవచ్చు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీక్లబ్, అంకినీడు స్ట్రోక్ సెంటర్, పి.కుటుంబరావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆద్వర్యంలో "ట్రెయిన్ క్యాంపు ఆన్ వీల్స్" అనే కార్యక్రమం చేపట్టారు. ఈ పదిరోజులు గుంటూరు లోని వివిధ ప్రాంతాలలో నిర్వహించ బడుతుంది. పుర ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని విజ్ఞప్తి. "బ్రెయిన్ క్యాంపు ఆన్ వీల్స్" ద్వారా %ద్రీ%, షుగర్, బి ఎం ఐమరియు డైట్ కౌన్సిలింగ్ చేసి రిస్క్ కార్డ్ అందజేయడం జరుగుతుంది. రిస్క్ ఆధారంగా జాగ్రత్తలు తీసుకోవడంవల్ల పక్షవాతం బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. పక్షవతాన్ని నివారించండి మెదడును కాపాడుకోండి అని పిలుపునిచ్చారు. బి ఈ ఎఫ్ ఏ ఎస్ టి (బి బ్యాలెన్స్, ఏ అలయన్స్, ఈ ఐస్, ఎఫ్ ఫేస్, ఏ ఆర్మ్స్, ఎస్ స్పీచ్ టి టైం) అనే నినాదం ద్వారా పక్షవాత లక్షణాలు గుర్తించి 4 1/2 గంటలు లోపు (గోల్డెన్ అవర్) చికిత్స చేయగలిగితే సాధారణ స్థితికి రావచ్చని చెప్పారు. లలితా హాస్పిటల్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో హాస్పిటల్ సిబ్బందితో పాటుగా లలితా నర్సింగ్ కాలేజ్ సిబ్బంది మరియు విద్యార్థులకు పక్షవాతం పై అవగాహన కల్పించి, పక్షవాతం రాకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజు మాట్లాడుతూ "ఇలాంటి ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయి. పక్షవాతం వంటి ప్రాణాంతక సమస్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలగాలి. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థగా మేము కూడా ఈ అవగాహనా కార్యక్రమాలకు పూర్తి మద్దతు ఇస్తామని, అవసరమైన చోట వాలంటీర్ సపోర్ట్ అందిస్తామని" తెలిపారు. కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్య అవగాహన మరింత పెరుగుతుంది అని డాక్టర్ రాఘవశర్మ సూచించారు.



# ప్రజాప్రయోజకర పనులు వెంటనే చేపట్టండి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వినియోగంలోలేని మంచినీటి బావుల ప్రదేశాలను ఏదైనా ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమాలకు వినియోగించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయమంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్డు వైండింగ్ పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. జాలయ్య కాంప్లెక్స్, టైర్ మార్కెట్ కాంప్లెక్స్, రాజారాం కాంప్లెక్స్ ల రీమోడలింగ్ కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాలాజీనగర్, ఐపీడీ కాలనీ, నెహ్రూనగర్ తోపాటు నాజ్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు 60 అడుగుల నుంచి 80 అడుగులు రోడ్డు విస్తరణపై చర్చించారు. మణిపురం బ్రిడ్జి సర్వీస్ రోడ్డు కోసం లిడ్ కార్పొరేషన్ నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ తోపాటు అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ల నిర్మాణంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కళాక్షేత్రంను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

**గుంటూరు మేజర్ న్యూస్:** భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి మార్గదర్శకమైన కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సాంస్కృతిక, కళారంగానికి పెద్దపీట వేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి కళాకారులకు అందరితోపాటు కాకుండా ప్రత్యేక పెన్షన్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ. నాటక సమాజాలు రిజిస్టర్ చేసుకోవాలని సూచన.. సంబంధిత డేటా బ్యాంక్ తో కళాకారులకు ప్రభుత్వం తరపున అవసరమైన సౌకర్యాలు అందించేందుకు వీలు కలుగుతుందని మంత్రి దుర్గేష్ వెల్లడికళారంగం అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని పిలుపు..సీఎం,డిప్యూటీ సీఎంలతో చర్చించి అమలు చేస్తామని హామీ. కళల జీవం పోసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కళల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్న మంత్రి దుర్గేష్. గత ప్రభుత్వ హయాంలో కళలకు ప్రాధాన్యతనివ్వలేదని, కళారంగాన్ని పట్టించుకోలేదని విమర్శించిన మంత్రి దుర్గేష్. ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేటాయించేందుకు సూత్రప్రాయంగా అంగీకరించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, మంత్రి దుర్గేష్.




# దీపావళి శుభాకాంక్షలు:ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రజలందరికీ శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మనిషి తనలోని అజ్ఞానాంధకారాన్ని జ్ఞాన దీపాలతో తొలగించుకోవాలనే గొప్ప సందేశం ఇచ్చే పండుగ దీపావళి అని ఆయన తెలిపారు. చీకటి వెలుగుల సమాహారమైన సమాజంలో ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని.. వెలుగుల పండుగ తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజా సంక్షేమంలో పోలీసుల పాత్ర



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పోలీసుల విధివిధానాలపై అంతు చిక్కని విధిగా ప్రజలు ఉన్నారు. వాటి విషయంలో ప్రజలకు పొలంక్షంగా వివరించేందుకు , తెలుసుకోవాలని ఆసక్తిగా ఉన్న ప్రజలకు కులాంశాలను నిపుణులు వివరిస్తున్నారు. పోలీసు చట్టం-1861లోని నిబంధన 23 ప్రకారం చట్టపరమైన విధులు-బాధ్యతలు నిర్వహించడం,న్యాయస్థానాలచే జారీ కాబడిన ఆదేశాలను తు.చ తప్పకుండా అమలు జరపడం, నేరాలను నిరోధించడం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నేరాలను ముందుగానే కనిపెట్టడం, అందుకు నేర సమాచారాన్ని వేగుల ద్వారా రహస్యంగా సేకరించడం, నేరాలు చేసే నిందితులను ముందే పసిగట్టి వారు చేయబోయే నేరాన్ని నిలువరించడం కోసం తగిన చట్టాల పరంగా చర్యలు తీసుకోవడం అలాంటి నేర నిందితులకు శిక్ష పడేటట్లు చేయడం. స్వంతదారుడు ఎవరనేది తెలియని వస్తువులను స్వాధీనం చేసుకుని న్యాయస్థానంలోని ప్రధమశ్రేణి న్యాయమూర్తికి తెలియపరచడం, వారి ఉత్తర్వుల మేరకు స్వంతదారుడిని కనుగొని వారికి ఆ ఆస్తిని అప్పగించడం... వంటి ముఖ్య విధులు పోలీసుశాఖ వారివి.పోలీసుశాఖ వారు పై వాటితో పాటు తమ శాఖకు చెందిన విధులను అందులోని పేదల పట్ల, అనాధల శవాల పట్ల, తప్పిపోయిన మహిళలు, చిన్నారుల పట్ల దయార్ద్ర హృదయులై సమాజంలోని సేవాపరమైన విధులు కూడా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందే ప్రయత్నం కొందరు పోలీసులు చేస్తున్నారు. తమ శరీరాలకు విశ్రాంతిని ఇవలేక వారి ఆరోగ్యాలను దెబ్బతీసుకునే పోలీసులు మరికొందరు ఉన్నారు. ఇదిలా ఉండగా అందులో కొందరు సబ్ ఇన్స్పెక్టర్లు, కొందరు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు తమకు కెటాయించిన పోలీసు స్టేషన్ లను తమ అడ్డా/అడ్డాలుగా, తమ సామ్రాజ్యంగా/సంస్థానంగా నిర్మించుకొని, భావించుకుని... చట్ట/చట్టాలను తమ చేతులలోనికి తీసుకొని చట్ట విరుద్ధంగా చేసే పనులకు పోలీసు స్టేషన్ లనే కేంద్రాలుగా చేసుకుని చట్ట విరుద్ధంగా పనులు చేస్తూ ఉన్నారు/నిర్వహిస్తున్నారు.

**భారతీయ పోలీసు వ్యవస్థ - బాధ్యతలు**

పోలీస్ వ్యవస్థ వ్యక్తిగత స్వేచ్ఛా భద్రతలను కాపాడుటయేకాక సంఘ వ్యతిరేక శక్తులపై తగు చర్య తీసుకొని, సాంఘిక భద్రత కాపాడుతుంది. పారితోషికము, ప్రశంస లేక ప్రత్యేకమైన గుర్తింపు, దర్యాప్తు అధికారితో గల స్నేహ బంధము, తోటి నేరస్తుని పశ్చాత్తాపము గుర్తించి పౌరుడుగా నేర సేకరణలోసహాయపడ వ్యక్తులతో మెలగవలిసిన పద్ధతులు కేసును గురించిన అన్ని వివరాలు అతనికి చెప్పకుండా అట్టి వారితో ఓర్పుగా మెలుగుతూ వారి వివరములు బహిర్గతము కాకుండా జాగ్రత్త తీసుకోవాలి. లౌకిక ప్రజాస్వామ్య రాజ్యంలోని సభ్యులుగా,పోలీసులు తమ దురభిప్రాయాలని పక్కన పెట్టి భారత ప్రజల మధ్య సామరస్యం సోదరభావం పెరిగే విధంగా సమాజంలోని భిన్నత్వానికి,మత,భాషపరమైన విషయాలకి అతీతంగా పోలీసులు నిరంతరం కృషి చేయాలి. హైదరాబాద్,ఢిల్లీ,ముంబాయి వంటి నగర పోలీసు కమీషనర్ ఒక బహిరంగ ప్రకటన చేయడం ద్వారా ఏదైనా ప్రజా ఉపయోగం కోసం ఒక బహిరంగ స్థలాన్ని తాత్కాలికంగా రిజర్వ్ చేయవచ్చు. అంతే కాకుండా నగర పోలీసు కమీషనర్ నిర్ణయించిన షరతులను పాటించని వ్యక్తికి అట్లాంటి నిషిద్ధ ప్రాంతంలోకి ప్రవేశించకుండా నిషేదించవచ్చు.

## పోలీసుల ప్రవర్తనా నియమావళి...

1.భారత రాజ్యాంగానికి పోలీసులు విధేయులై ఉండాలి.పౌరులకి రాజ్యాంగం అభయమిచ్చిన హక్కులని సమర్థించి నిలబెట్టే ప్రయత్నం చేయాలి.వాటిని గౌరవించాలి.

2.చట్టబద్దంగా తయారయిన శాసనాల ఆవశ్యకతను దాని సహేతుకను ఔచిత్యాన్ని ఎట్టిపరిస్థితులలోను ప్రశ్నించకూడదు.శాసనాలని నిష్పక్షపాతంగా.. దృఢంగా పట్టుదలతో అమలు చేయాలి. అలా అమలు చేసే క్రమంలో ఎలాంటి భయం పక్షపాతం దురుద్దేశ్యం కక్షసాధింపులు ఉండకూడదు.

3.తమ అధికారాల, విధుల పరిమితులని పోలీసులు తప్పక గుర్తించాలి.న్యాయవ్యవస్థ విధులని పోలీసులు అక్రమంగా స్వీకరించి(స్వీకరించినట్లు కూడా కన్పించకూడదు)తీర్పులని చెప్పడం తప్పు చేసిన వారిని శిక్షించకూడదు.

4.శాంతి భద్రతలకి భంగం కలిగించే వ్యక్తులతో సాధ్యమైనంత వరకు సామరస్యంగా మాటలాడి, సలహా ఇచ్చి, వార్నింగ్ ఇచ్చి శాంతిభద్రతలని కాపాడాలి. బలప్రయోగం తప్పనిసరి అయినపుడు పరిస్థితులను బట్టి సాధ్యమైనంత తక్కువ బలాన్ని ఉపయోగించాలి.

5.నేరాలు జరగకుండా నిరోధించడం,శాంతి భద్రతల క్రమంలో వుంచడం అనేది పోలీసుల ప్రాథమిక విధి.వీటిని విధిగా నిర్వర్తించడమే పోలీసుల సామర్థ్యానికి నిదర్శనం.అంతేకాని వాటిని పరిష్కరించడం వారి సాక్ష్యానికి సాక్ష్యం కాదు.

6.ప్రజల్లో తాము ఒకరమని పోలీసులు గుర్తించాలి.ప్రజలకి పోలీసులకి వున్న బేధం ఒక్కటే.ప్రతి పౌరునిపై వుండే విధులని పూర్తి స్థాయిలో నిర్వర్తించడానికి సమాజ హితానికి సమాజం తరపున నియమించబడిన ఉద్యోగులన్న విషయాన్ని పోలీసులు గుర్తించాలి.

7.ప్రజల సహకారం ఉన్నప్పుడే పోలీసులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలమని,వారిపైన తమ సామర్థ్యం ఆధారపడి వుందని పోలీసులు గ్రహించాలి.

# ప్రభుత్వ ఆదాయానికి గండి.. అధికారులు జేబులు దండి..



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** దీపావళి మందుల దుకాణాల ఏర్పాటు, పర్యవేక్షణ ఏ ఒక్క శాఖఅధికారులకే బాధ్యులను చేయలేం. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, జీఎస్టీ, అగ్నిమాపకశాఖ అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ఈ శాఖ అధికారులు సమన్వయం అవసరం. దుకాణాలకు అనుమతులు ఇచ్చిన తర్వాత పర్యవేక్షణ లోపించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అనుమతులతోపాటు పర్యవేక్షణ కూడా జరిగితే తీసుకున్న లైసెన్స్ మేరకే వ్యాపారం చేస్తున్నారా అంతకుమించి చేస్తున్నారా, అనుమతి ఉన్నచోట చేస్తున్నారా వేరే చోట చేస్తున్నారా అదనపు షాపులు నిర్వహిస్తున్నారా అన్న అంశాలు పరిగణలోకి తీసుకుని ఉంటే ప్రభుత్వానికి మరింత ఆదాయం పెరిగి ఉండేది. గుంటూరు నగరంలో గత ఏడాదికి భిన్నంగా ఈ ఏడాది ఎక్కువ మొత్తంలో అనధికారికంగా ఎక్కువ షాపులు నిర్వహిస్తున్నారు.

### నిబంధనలు సమావేశాలకే పరిమితమా...!?

ప్రభుత్వం ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ అనేక నిబంధనలు రూపొందించింది. అయితే ఏ ఒక్క నిబంధన గుంటూరులోని బాణాసంచా వ్యాపారులు పాటించిన దాఖలాలు లేవని చెప్పక తప్పడం లేదు. నిబంధనలు కాగితాలకు, సమావేశం నిర్వహించుకునే గైడ్లైన్స్ ఇచ్చుకోవడానికే అధికార గణం పరిమితమైంది. లైసెన్స్లో పొందుపరిచిన స్థలంలో మాత్రమే దుకాణం ఏర్పాటు చేసుకోవాలి. నివాస ప్రాంతాల వద్ద, స్కూల్, ఆసుపత్రి, ప్రైవేట్ ఇళ్ళ దగ్గర బాణాసంచా నిల్వ చేయకూడదు. షాపులు లేదా గోదాముల మధ్య కనీసం 3 మీటర్ల దూరం ఉండాలి. నిల్వ స్థలంలో బాణాసంచా పరిమితి లైసెన్స్ పొందిన మోతాదు కంటే ఎక్కువ నిల్వ ఉంచడం నేరం. రక్షణ బకెట్లు, నీటి ట్యాంక్, శాండ్ బాగ్ లు నిల్వ స్థానంలో తప్పనిసరిగా ఉండాలి ? అనధి కారిక వ్యక్తులు, చిన్నపిల్లలతో బాణాసంచా దుకాణాల్లో పనిచేయించరాదు.

### దుకాణాల్లో కనీస జాగ్రత్తలు..

దుకాణాల్లో కలప, టార్పాలిన్, వస్త్రం వంటి త్వరగా మంటలు అంటుకునే వస్తువులను ఉపయోగించకూడదు. విద్యుత్ కనెక్షన్లు నాణ్యంగా ఉండాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలా అనేక నిబంధనలు ఏవీ కూడా అమలు అవుతున్న దాఖలాలు కనిపించవు. ప్రతి షాపు ముందు ధరలు పట్టిక తూ. చా తప్పకుండా ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఏ షాపు వద్ద కూడా ఈ పట్టిక కనిపించదంటే ఆశ్చర్యం కాదు. అదేమని ప్రశ్నిస్తే వ్యాపారులంతా సిండికేట్ గా మారి, అధికారులకు ఆమ్యామ్యాలు అందజేసి తమ వ్యాపారాలను **"మూడుపూలు ఆరు కాయలు"** నిర్వహించుకుంటున్నారు.

### అక్రమాలను గుర్తించి ఆదాయం పెంచడంలో అధికారులు విఫలం..

దీపావళి బాణాసంచా దుకాణాలను తాత్కాలిక, రిటైల్ గా దీపావళి వంటి పండుగల సమయంలో దుకాణాల ఏర్పాటుకు మున్సిపల్, రెవెన్యూ, అగ్నిమాపక. పోలీస్ శాఖల నుంచి అనుమతులు (నిరభ్యంతర పత్రాలు )పొందాలి. మున్సిపల్ శాఖ నుండి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి. హోల్ సేల్ గా పెద్ద మొత్తంలో వ్యాపారం కొనసాగుతున్నప్పుడు జీఎస్టీ అధికారులు పర్యవేక్షణ కూడా అవసరమౌతాయి. కాని ఈ మొత్తం వ్యవహారంలో ఎవరి దారి వారిదే కావడంతో బాణాసంచా వ్యాపారుల ఆటలు కొనసాగుతున్నాయి. ఒక ప్రత్యేక సమస్యను పరిష్కరించడానికి లేదా ప్రత్యేక కార్యాచరణను అమలు చేయడానికి ప్రభుత్వం లేదా సంస్థ తాత్కాలికంగా ఏర్పాటు చేసే ప్రత్యేక బృందంను టాస్క్ ఫోర్స్ గా వ్యవహరిస్తారు. అధికారుల మధ్య -సమన్వయం లోపించినప్పుడు పోలీసు, రెవెన్యూ, ఫైర్ స్థానిక మునిసిపల్ శాఖలతో పాటు సంబంధిత శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి దాడులు నిర్వహించి ఉంటే



ప్రభుత్వానికి మరింత ఆదాయం పెరిగి ఉండేది.

### మాకేంటి అంటున్న అధికార గణం...


దీపావళి మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. పర్మిషన్లు కూడా లేవు.?. సరే మాకేంటో చెప్పండి..?మాకు ఎంత ఇస్తారు..? ఎన్ని గిఫ్ట్ బాక్స్ లు అందజేస్తారో చెప్పండి.. అంటూ పోలీస్ రెవిన్యూ శాఖ అధికారులు తీవ్రంగా ఉందని బాధితులు నేటి దినపత్రిక సూర్య విలేకరులతో వారి గోడును వెళ్లబోసుకున్నారు. సుమారు 70 వేల రూపాయలతో చిన్నపాటి దుకాణం పెట్టిన వారిని కూడా పోలీస్ శాఖ అధికారులు వదల్లేదని బాధితులు వాపోయారు. అరండల్ పేట పోలీస్ స్టేషన్ ఎదురు సందులోనే జనసంచారం ఎక్కువగా ఉండే పదో లైన్లో పెద్ద మొత్తంలో కనీస జాగ్రత్త చర్యలు లేకుండా దీపావళి మందుల దుకాణాలు ఏర్పాటు చేశారు. గుజ్జనగుండ్ల డీమార్ట్ వద్ద, అరుణలవపేట, కోరిటపాడు, అమరావతి రోడ్డు శారదా కాలనీఅమరావతి రోడ్డు శారదా కాలనీ, పాత గుంటూరు, కొత్తపేట, నల్లచెరువు, మంగలిగుంట, ఆర్టీసీ కాలనీ, మంగళ దాస్ నగర్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాంతాలలో అనధికారంగా షాపులు నిర్వహించి అధికారులకు మామూలు అప్పగించుకున్నట్లు ప్రచారంలో ఉంది. నీది ఏమైనాప్పటికీ ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం **"రెవెన్యూ, ఖాకి, జీఎంసీ,"** తదితర శాఖల పరం కావడం శోచనీయం.

# తప్పు చేస్తే శిక్ష తప్పదు - మంత్రులు నారాయణ, అనిత

- గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామం లో హత్యగావించబడ్డ తిరుమలశెట్టి లక్ష్మి నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు అనిత, నారాయణ.
- హత్యకు కేవలం ఆర్థిక లావాదేవీలే కారణం, క్రిమినల్స్ కు కులం, మతం ఉండదు - స్పష్టం చేసిన మంత్రులు.
- ముఖ్యమంత్రి ఆదేశాలతో భాదిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించిన మంత్రులు.
- భాదితురాలిని, ఆమె కుటుంబాన్ని ఆదుకునే విషయమై ముఖ్యమంత్రి కి సమగ్ర నివేదిక అందజేస్తామని ప్రకటించిన మంత్రులు.
- బాధిత కుటుంబసభ్యులతో ఫోన్ లో మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.



**కందుకూరు, మేజర్ న్యూస్ :** గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మి నాయుడు హత్యోదంతం పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత తెలిపారు. అక్టోబర్ 2 న హత్య జరిగిన జిల్లాలోని గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో భాదిత కుటుంబాన్ని ఆదివారం మంత్రులు అనిత, నారాయణ పరామర్శించారు. లక్ష్మీ నాయుడు భార్య సుజాత ను, అతని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించడమే కాకుండా నేరుగా అక్కడి నుండే బాధితురాలితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,డిప్యూటీ సీఎం లతో ఫోన్ లో మాట్లాడించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత, పట్టణాభివృద్ధి మరియు పురపురపాలక శాఖ మంత్రి నారాయణ తో కలసి మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు హత్య దురదృష్టకర సంఘటనయని, ఆర్థిక లావాదేవీలే కారణమని ప్రాధమిక విచారణలో తేలిందని, హత్య చేసిన నిందితులు, అందుకు ప్రేరేపించిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామన్నారు. నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. భాదితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అయితే ఆడబిడ్డ ఆవేదన, అతని తల్లిదండ్రుల కడుపు కోతను గమనించి హత్యను రాజకీయం చేయవద్దని అందరికీ నమస్కరించి చెబుతున్నామన్నారు. క్రిమినల్స్ కు కుల, మతాలు ఉండవని, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. భర్తను కోల్పోయి విషాదంలో ఉన్న సుజాత, వారి పిల్లలను ఆదుకునే విషయమై సమగ్ర నివేదిక తయారుచేసి ముఖ్యమంత్రి కి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కు అభినందన సభ..

**గుంటూరు మేజర్ న్యూస్ :** చైర్మన్ ఎస్సీ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ కె ఎస్ జవహర్ మిత్ర బృందం గుంటూరు వారి ఆధ్వర్యంలో ఆయనకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నక్కా ఆనందబాబు మాజీ మంత్రివర్యులు మరియు శాసనసభ్యులు వేమూరు నియోజకవర్గం, బూర్ల రామాంజనేయులు శాసనసభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం, గళ్ళా మాధవి శాసనసభ్యులు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, శ్రీమతి హెనీ క్రిస్ట నా చైర్ పర్సన్ జిల్లా పరిషత్ గుంటూరు, కత్తెర సురేష్ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి తెలుగుదేశం పార్టీ, శ్రీ మేడిద బాబురావు ఎస్సీ, వెల్ఫేర్ అసోసియేషన్,సుదర్శి ప్రకాష్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు, శ్రీ కైతేపల్లి షాలెం రాజు, గ్రేస్ ఫౌండేషన్, తదితరులు హాజరై వారి యొక్క సందేశాన్ని ఇచ్చినారు. రామాంజనేయులు మాట్లాడుతూ ఆర్టికల్ 338 ప్రకారం ఎస్సీ కులముల వారికి రక్షణ మరియు అభివృద్ధి కొరకు ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేయబడినదని దీనికి కేఎస్ జవ జవహర్ సమర్ధుడని వీరికి ఈ పదవిని అప్పగించినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మానవ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపియున్నారు. అదే విధముగా నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఎస్సీలు ఎక్కువమంది ఇబ్బంది పడ్డారని వారినందరినీ రక్షించాల్సిన బాధ్యత మన ప్రభుత్వం పై ఉన్నదని దీనికి కె ఎస్ జవహర్ సమర్ధులని కొనియాడటం జరిగినది. పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో లిడ్ క్యాప్ భూములన్ని వేరే కులముల వారికి ధారాధత్తము చేశారని వాటిని మరలా ఎస్సీ కులము వారికి అందించాలని దీనిపై చైర్మన్ ఎస్సీ కమిషన్ వారు తగిన సహాయ సహకారాలు అందించాలని తెలిపినారు. గళ్ళా మాధవి మాట్లాడుతూ కేఎస్ జోహార్ మంచి జ్ఞానము గల వ్యక్తని మాలాంటి యువ నాయకులకు వారు తోడ్పాటు ఇవ్వాలని, కారుమూరి అమల కుమారి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ స్టేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జవహర్ యొక్క గొప్పతనాన్ని తెలియపరుస్తూ సన్మాన పత్రాన్ని సమర్పించినారు. కార్యక్రమానికి చావలి బాలస్వామి రిటైర్డ్ డిఐజి రిజిస్ట్రేషన్, స్టాంప్స్ వారు అధ్యక్షత వహించినారు, కె ఎన్ సుకుమార్, జాయింట్ సెక్రెటరీ ఏపీ ఎన్జీవోస్ వారు సభా పరిచయం చేసినారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ జోహార్ మిత్రబృందం గుంటూరు వారు అందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసినారు.

# ప్రజలందరి జీవితాల్లో కన్నీటి, కష్టాల చీకట్లు తొలగిపోవాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజలందరి జీవితాల్లో కన్నీటి, కష్టాల చీకట్లు తొలగి, సంతోషపు వెలుగు రేఖలు విరజిమ్మే దీపావళి పండుగను పురస్కరించుకుని తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు. ద్వాపర యుగంలో నరకాసుర వధతో.. నరక చతుర్థశి నాడు ప్రజల జీవితాల్లో అంతులేని కాంతులు నింపగా, అదే స్ఫూర్తితో రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలనకు చరమగీతం పాడి, కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజలకు అంతే బాధ్యతతో సుపరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి అన్నారు. గత 16 నెలల పాలనలో రాష్ట్రంలో ప్రతీ రంగంలో సరికొత్త ఆశలు చిగురింపజేసి, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నామని సగర్వంగా చెప్పగలం. గత పాలనలో కారు చీకట్లు కమ్ముకున్న రాష్ట్రాన్ని తన దూరదృష్టి, సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతో చంద్రబాబు ముందుండి నడిపిస్తోన్న తీరుపై నమ్మకంతోనే నేడు పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సస్ చేశాం.. జీఎస్టీ సంస్కరణలతో నిరుపేద కుటుంబాలకు ముందుగానే దీపావళి కానుకను అందించాం. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ చిన్న, మధ్య తరగతి పారిశ్రామికవేత్తలకు అండగా నిలబడేందుకు తొలి విడతగా రూ. 1500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలను విడుదల చేయనున్నట్లు పండుగ కానుకగా ప్రకటించడం.. ంటే.. రాష్ట్రంలో గతేడాది అధికారం చేపట్టిన వెంటనే.. నిధుల కొరత ఉన్నప్పటికీ, అధ్వాన్న రోడ్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించి గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాం అన్నారు.